తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 73 పేజీలు - 6 బుధవారం 05 ఫిబ్రవరి 2025

ఢిల్లీ సిఎం ఆతిశీపై పోలీసుల ఎఫ్ఐఆర్

తొలి అక్షరం/న్యూఢిల్లీ: ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి)ని ఉల్లంఘి ంచారని, విధి నిర్వహణలోని ప్రభుత్వో ద్యోగులను అడ్డుకు న్నారని ఆరోపిస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి, కల్కాజి ఆప్ అభ్యర్థి ఆతిశీపై ఢిల్లీ పోలీసులు మంగళవారం ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీస్ అధికారి ఒకరు తెలియజేశారు. ఫతే సింగ్ మార్గ్‌లో డ్యూటీలో ఉన్న ఒక అధి కారిని అడ్డుకున్న ఆప్ మద్దతుదారులతో ఆతిశీ ఉన్నారని పోలీ సులు వెల్లడించారు. ఇద్దరు ఆప్ సభ్యులు ఒక పోలీస్ కానిస్టే బుల్‌పై దౌర్జన్యం చేశారని వారు ఆరోపించారు. 'కల్కాజి ఆప్ అభ్యర్థిపై వివిధ సెక్షన్ల కింద గోవింద్‌పురి పోలీస్ స్టేషన్‌లో ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేశాం. మరింత దర్యాప్తు సాగుతోంది' అని పోలీస్ అధికారి తెలిపారు. ఆప్ అభ్యర్థి 5070 మంది మద్దతు దారులు, 10 వాహనాలతో ఫతే సింగ్ మార్గ్‌లో కనిపించినందున ఈ చర్య తీసుకున్నట్లు ఆయన వివరించారు.

కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ

- బిసిలకు పథకాల్లో లబ్ది చేకూర్చాలన్నదే లక్ష్యం
- పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం
- విపక్ష పార్టీలు ఇందుకు సిద్ధంగా ఉన్నాయా చెప్పాలి
- దేశంలోనే తొలిసారిగా కులగణన సర్వే చేపట్టాం
- నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి
- కులగణన సర్వేపై రాజకీయాలు చేయొద్దన్న మంత్రి పొన్నం

తొలి అక్షరం/హైదరాబాద్, 4: బిసి కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. ఇలా పాల్గొనని నేతలకు సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారికి మైక్ ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు. 'కులగణన సర్వే 50 రోజులు వివరాలు 2లో

ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన

- వర్గీకరణ అమలుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడి
- కమిషన్ నివేదిక మేరకు రిజర్వేషన్ల అమలు
- తనజీవితంలో చరిత్రలో నిలిచిచిపోయే రోజు
- అసెంబ్లీలో ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్, 4: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసింది. కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించింది. నేరుగా ప్రజలను కలుసుకుని విజ్ఞప్తులు సేకరించింది. మరికొందరు కమిషన్‌కు వివరాలు 2లో

వికసిత భారత్ తమ ధృఢ సంకల్పం

- ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం
- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం
- తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు
- కొందరు సెల్ఫీలు దిగుతూ..అద్దాల మేడల్లో ఉంటారు
- ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం

తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 04: రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృత జ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పద్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్ట్యాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్ర్యం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ వివరాలు 2లో

యధాతథంగా పాతపన్ను విధానం

- రద్దు చేసే ఆలోచన లేదన్ననిర్మలా సీతారామన్

ఐటి కార్యాలయానికి చేరుకున్న దిల్ రాజు

నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆప్ పోరాటం

తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 04:బుధవారం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకో నున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల పక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు కాగా.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారిలో 20 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలుగా ఉంది. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల తొలిసారి ఓటేసే వారి సంఖ్య 2.08 లక్షలు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అవసరాలు ఉన్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పీడబ్ల్యూడీ వర్గం నుంచి 79,430 వివరాలు 2లో

ఫిరాయింపుదారులకు షాక్

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు

చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వంతో రిటైర్మెంట్ ఉద్యోగులకు ఇబ్బందులు

- కనీసం హాస్పిటల్‌కు వెళ్లామన్న డబ్బుల్లేని పరిస్థితి : హరీశ్‌రావు

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి4: చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, దీనిలో భాగంగానే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఈ పోలీస్ అధికారి ఆవేదన చూస్తే హృదయం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన

ఠాగూర్ నారాయణ సింగ్ ఇలాంటి పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరమని హరీష్‌రావు వాపోయారు. ఒకవైపు ఆ అధికారి రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రమైన వివరాలు 2లో

మా ఇంట్లో రేవంత్‌రెడ్డి ఫొటో లేదు

- ఇంకా కేసీఆర్ ఫొటోనే ఉంది
- హైడ్రా తీరుపై మరోసారి మండిపడ్డ దానం నాగేందర్

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి4: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై పలు సందర్భాల్లో నోరువిప్పారు. హైడ్రా వల్ల పేదల జీవితాలు ఆగం అవుతున్నాయని, పిల్లల పుస్తకాలు, సామగ్రి బయటపడేయడంతో బాధకలుగుతుందని అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాజాగా మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను పోలీసులతో, హైడ్రా విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. మా ఏరియాకు వస్తే ఊరుకునేది లేదని రంగనాథ్‌కు చెప్పిన. పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను. అవసరమైతే జైలుకు పోతా కానీ కాంప్రమైజ్ కాను. నా ఇంట్లో వైఎస్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ఫోటో ఇంకా రాలేదు" అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సొంత వివరాలు 2లో

నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

మంది ఓటర్లు ఉన్నారు. ఇక 100 సంవత్సరాలు దాటిన ఓటర్ల సంఖ్య 830గా ఉంది. 85 ఏళ్ల వయస్సు దాటిన ఓటర్లు 1.09 లక్షల మంది ఉన్నారు. ఢిల్లీలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 1,261గా ఉంది.ఈ ఎన్నికల్లో మరోమారు అధికారం దక్కించుకుని హ్యాట్రిక్ కొట్టాలని ఆప్ భావిస్తోంది. బిజెపి దీటుగా ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్ కూడా ఒంటరి పోరాటం చేస్తోంది.తృణమూల్,సమాజ్‌వాదిపార్టీలు ఆప్‌కు మద్దతుగా నిలిచాయి.

యధాతథంగా పాతపన్ను విధానం

- రద్దు చేసే ఆలోచన లేదన్న నిర్మలా సీతారామన్

తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 04: యధాతథంగా పాతపన్ను విధానం ఉంటుందని, దానిని రద్దు చేసే ఆలోచన లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం నేపథ్యంలో దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇండియాటుడే- బిజినెస్‌టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. 'పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వంతో రిటైర్మెంట్ ఉద్యోగులకు ఇబ్బందులు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్య సమస్యలు, మరోవైపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి ఆందోళన చెందు తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య భద్రత కార్డుతో చికిత్స చేయించుకుందామని ఆస్పత్రికి వెళ్తే ఆ కార్డు చెల్లదని పంపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ విశ్రాంత పోలీసు ఉద్యోగికి శాపంగా మారిందని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఒక నారాయణ సింగ్ సమస్య కాదని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ అయిన 8000 మంది ప్రభుత్వ ఉద్యోగుల జీవన్మరణ సమస్య అని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉద్యోగుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్యసేవలు పొందడంలో అంతరాయం కలగకుండా ఈహెచ్ఎస్, పోలీస్ ఆరోగ్య భద్రత కార్డులు ఆస్పత్రుల్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

ఐటి కార్యాలయానికి చేరుకున్న దిల్ రాజు

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి4: ఎఫ్ డిసి చైర్మెన్, నిర్మాత దిల్ రాజు ఐటి కార్యాలయానికి వెళ్లారు. గత వారం దిల్ రాజు ఇంట్లో నాలుగు రోజుల పాటు ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం వ్యాపారాలకు సంబంధించిన వివరాలు తీసుకరావాలని దిల్ రాజుకు నోటీసులు పంపారు. సినిమాల నిర్మాణం, ఎగ్జిబిషన్ లాభాల వ్యవహారంపై ఐటి అధికారుల ఆరా తీశారు. జనవరి 21న శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, మైత్రి మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థల్లో ఐటి అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఐటి సోదాలు అనేది కామన్.. అకౌంట్ బుక్స్ చెక్ చేసి స్టేట్‌మెంట్ తీసుకున్నారని, మా ఇంట్లో రూ.20 లక్షల లోపే డబ్బులు ఉన్నాయని టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు గతంలో తెలిపిన విషయం విధితమే.

కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ

(మొదటి పేజీ తరువాయి)

జరిగితే .. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొనలేదు' అని అన్నారు. గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను ఎందుకు బయటపెట్టలేదో చెప్పాలన్నారు. దానిని పబ్లిక్డొమైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. ఆనాడు అధికారికంగా అసెంబ్లో ఎందుకు పెట్టలేదని బిఆర్ఎస్‌ను నిలదీసారు. ఇదే సందర్భంలో రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ అవసరం కనుక అసెంబ్లీలో తీర్మానం చేసినా లాభం లేదన్నారు. అందుకే పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పక్షాన బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం అని ప్రకటించారు. అన్ని పార్టీలు దీనికి కట్టుబడి ఉంటాయా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో బీసీలకు మేం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడి నుంచి మాట తీసుకున్నా. అన్ని పార్టీలు బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలి. కులగణన సర్వే డేటాను సంక్షేమ పథకాల విధానాల తయారీకి వాడతాం. 1931 నుంచి ప్రతి పదేళ్లకు ఓసారి జనగణన చేపట్టారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఇప్పటివరకు జనగణన జరగలేదు. 2021 నుంచి ఇప్పటి వరకు సర్వే చేయకుండా వదిలేశారు. దీనిపై బిజెపి నేతలు ప్రధాని మోడీపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదన్నారు. బలహీనవర్గాలకు వారి హక్కులు ఇవ్వడం భాజపాకు ఇష్టం లేదు. ప్రధాని మోదీ .. బలహీనవర్గాలకు ఏదైనా సాయం చేయాలనుకుంటే 2021లో లెక్కించాల్సిన జనాభాను ఇంతవరకు ఎందుకు చేయలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నివేదికలోని అంశాలను సీఎం వివరించారు. 'రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేయాలని ఫిబ్రవరి 2024లో నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటక, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాం. సర్వే నిర్వహించే విధానాలపై వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నాం. దాదాపు 50 రోజుల పాటు సర్వే జరిగింది. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాలు, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే నిర్వహించాం. రాష్ట్రంలో మొత్తంగా 1.12 కోట్ల కుటుంబాల వివరాలు సర్వే చేశాం. సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 (17.43 శాతం), బీసీలు (ముస్లిం మైనారిటీ మినహా) 1,64,09,179 (46.25 శాతం), ఎస్టీలు 37,05,929 (10.45 శాతం), ముస్లిం మైనారిటీలు 44,57,012 (12.56 శాతం) మంది ఉన్నారు. ఈ నివేదికను సంక్షేమ విధానాల తయారీకి వినియోగిస్తాం.జనగణన కంటే పకడ్బందీగా కులగణన చేశాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాం. ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్లకంటే ఎక్కువ ఇళ్లలో సర్వే చేయలేదు. 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేశాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు పనిచేసి డేటా క్రోడీకరించారు. మొత్తంగా రూ. 125 కోట్లు ఖర్చు చేసి సర్వే ద్వారా సమగ్ర వివరాలు సేకరించాం. మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సర్వే చేయించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సర్వే రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుంది. భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్రంగా వివరాలు సేకరించాం. బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది. బీసీలకు న్యాయం చేసేందుకు చేపట్టాల్సిన పథకాలపై విపక్షాలు సూచనలు చేయాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. అంతకుముందు సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాల్లో సుమారు 2 గంటలపాటు క్యాబినెట్ భేటీ కొనసాగింది. ఈ నివేదికలను మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. క్యాబినెట్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'దేశంలో మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించాం. పకడ్బందీగా సర్వేచేసి సమాచారం సేకరించాం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నాం. కులగణన విషయంలో ప్రధాని పైనా ఒత్తిడి పెరుగుతుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉప సంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్తాం. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా! ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు.

ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

ఆన్‌లైన్ ద్వారా విజ్ఞప్తులు అందించారు. 82 రోజుల్లో కమిషన్ తన నివేదికను అందించింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను గ్రూప్-1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది.గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ (జనాభా 3.288 శాతం), గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్ (జనాభా 62.74 శాతం), గ్రూప్-3లోని 26 ఉప కులాలకు 5శాతం రిజర్వేషన్ (జనాభా 33.963శాతం) కల్పించాలని వర్గీకరణ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీ వర్గీకరణ, కులగణన.. నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశాలు. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా గుర్తుండి పోతుందని సిఎం రేవంత్ అన్నారు. ఎందరో ముఖ్యమంత్రులకు రాని అవకాశం నాకు వచ్చింది. చాలా రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఓటు బ్యాంకుగా చూశాయి తప్ప.. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ప్రయత్నం చేయలేదు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం ద్వారా సమాజంలో తరతరాలుగా నిర్లక్ష్యానికి, దోపిడీకి గురైన వారికి న్యాయం చేయాలని సంకల్పించాం. వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతున్నా అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 30, 40 ఏళ్ల నాటి ఆకాంక్ష నేడు సాకారం అవుతోందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల కొందరిలో భయం, అభద్రతాభావం కలుగుతోంది. వర్గీకరణ వల్ల ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదు. అంటరానితనం అనేది ప్రపంచం అంతటా ఉంది. ఎంత చదువుకున్నా.. ఎంత ఎదిగినా.. ఎక్కడో ఒకచోట వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుంది. గాంధీజీ, అంబేద్కర్ వంటి మహనీయులకు కూడా వివక్ష తప్పలేదు. సామాజిక న్యాయం ఎక్కువగా కల్పించింది కాంగ్రెస్ పార్టీయే. 50 ఏళ్ల క్రితమే దళితనేత దామోదరం సంజీవయ్యను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంను చేసింది కాంగ్రెస్ పార్టీ. జగ్జీవన్‌రామ్, దామోదరం సంజీవయ్య వంటి వారికి ఉన్నత పదవులు ఇచ్చింది. సామాజిక ఫలాలు అందరికీ అందాలనేది కాంగ్రెస్ పార్టీ తపన. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం రాజకీయ కారణాలతో తీసుకోలేదు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి తీసుకున్న నిర్ణయం ఇది. ప్రభుత్వానికి సంబంధం లేకుడా కమిషన్ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఉంటుందని ఏఐసీసీ ఎప్పుడో చెప్పిందని పేర్కొన్నారు. 30 ఏండ్ల ఉద్యమానికి ఈ రోజు పరిష్కారం దొరికిందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్ పై అసెంబ్లీలో తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన.. వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. సామాజిక న్యాయం అంబేద్కర్ కల అని చెప్పారు. ఇది మా ఏండ్ల నాటి కల అని అన్నారు. దేశంలో ఎస్సీలను ఏనాడు మనుషులుగా చూడలేదన్నారు. ఓ దళితున్ని పార్టీ అధ్యక్షుడిగా చేసింది కాంగ్రెస్ పార్టీనే అని కొనియాడారు.

వికసిత భారత్ తమ ధృఢ సంకల్పం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటావో' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపైన అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం'అని ప్రధాని వివరించారు. అలాగే ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజీవ్రాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజీవ్రాల్ విలాసవంతమైన శీష్ మహల్ పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు. ప్రధాని ప్రసంగిస్తున్నంత సేపు అధికారపక్షం సభ్యులు చప్పట్లతో అభినందించారు.

ఫిరాయింపుదారులకు షాక్

● సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి4: పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

మా ఇంట్లో రేవంత్‌రెడ్డి ఫొటో లేదు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలో పెను సంచలనంగా మారాయి. అధికార పార్టీలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దానం వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ నేతలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చింతల్ బస్తీ కూల్చివేతలకు సంబంధించి దానం వ్యవహారతీరును పరిశీలిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తెలిపారు. తాజాగా మరోసారి అధికారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పాటు రేవంత్ రెడ్డి ఫోటో విషయంలో ఆయన తీరుపై కాంగ్రెస్ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. కాగా.. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఇటీవలకాలంలో చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే.. అధికారులపై విరుచుకుపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచి ఇక్కడికి బతకాడానికి వచ్చి.. ఇక్కడే ఉన్న మమ్మల్ని బతకనివ్వరా అంటూ ప్రశ్నించారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్చరించడంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. కానీ దానం చేసిన మాస్ వార్నింగ్ సంచలనం రేపింది.

లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

తొలి అక్షరం/నర్సింహులపేట ఫిబ్రవరి 4: మండలంలో పెద్ద నాగరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మందుల పరుశురాములు మాదిగ మరియు ఎం ఎస్ పి మండల అధ్యక్షులు దూరు శ్రీపాల్ మాదిగ వీరి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు..ఫిబ్రవరి 7న జరిగే ఎస్సీవర్గీకరణ లో భాగంగా లక్ష డప్పులు వెయ్యి గొంతులు ర్యాలీలో భాగంగా నర్సింహులపేటలో ఉన్నటువంటి ఎమ్మార్పీఎస్ మాదిగ బిడ్డలు, ఎంఎస్ ఎఫ్.నాయకులు ఈ ర్యాలీని విజయవంతం చేయగలరని కోరుకుంటున్నాం.ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద నాగరం గ్రామ అధ్యక్షులు మందుల వెంకటేష్, మరియు గ్రామ ప్రధాన కార్యదర్శి శాఘంటి రమేష్ ,నర్సింహులపేట మండల ఉపాధ్యక్షులు దూరు రమేష్ ,మండల ప్రధాన కార్యదర్శి కొమిరె ఉపేందర్ మాదిగ, నర్సింహులపేట టౌన్ అధ్యక్షుడు దూరు గిరి, ఎం ఆర్ పి ఎస్. నాయకులు పాల్గొన్నారు

సుజీవన్ వావిలాలకు ఘనంగా సన్మానం

- బ్రాహ్మణ పరిషత్ షాద్నగర్ పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైనందుకు సన్మానించిన భాగ్యనగర్ రాఘవేంద్ర కాలనీవాసులు

తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి04: షాద్ నగర్ పట్టణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సుజీవన్ వావిలాల ను సన్మానించిన భాగ్యనగర్ కాలనీ రాఘవేంద్ర కాలనీ వాసులు అన్నయ్య రంగయ్య మంతెన రమేష్ రమేష్ సల్మాన్ షోయబ్ మహేష్ ఇంతియాజ్ తదితరులు. పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడైన వావిలాల సుజీవన్ రాజకీయపరంగా సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాడని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుంటూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని అలాంటి వ్యక్తిని బ్రాహ్మణ పరిషత్ షాద్నగర్ పట్టణ అధ్యక్షునిగా నియమించడం చాలా సంతోషంగా ఉందంటూ, ఆయనను సన్మానించడం ఆయన పట్ల మాకు ఉన్న అభిమానాన్ని చాటుతుందని, భగవంతుని ఆశీర్వాద బలంతో ఆయన మరిన్ని ఉన్నత పదవుల్లో కొనసాగాలని, అత్యంత ఉజ్వలమైన భవిష్యత్తును భగవంతుని దీవెనలతో ఆయన పొందాలని భాగ్యనగర్ రాఘవేంద్ర కాలనీ కాలనీవాసులు ఆకాంక్షించారు.

ఆర్ఆర్ బి, ఎస్ఎస్సీ, బ్యాంకింగ్ ద్యోగాలకు ఉచిత శిక్షణ..

తొలి అక్షరం/పెద్దపల్లి: తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఆర్ఆర్ బి, ఎస్ఎస్సీ,బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ పౌండేషన్ కోర్సుకు ఉచిత కోచింగ్ కు దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఉమ్మడి జిల్లా కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన నిరుద్యోగులు ఫిబ్రవరి 9వ తేదీ వరకు వెబ్ సైట్ WWW.tgbcstudycircle.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.అభ్యర్థి తల్లిదండ్రుల ఆదాయం ఏడాదికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు ఉండాలన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్ డిగ్రీ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారం గా ఎంపిక ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ 12-02-2025 నుంచి 14-02-2025 వరకు ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్ ను లేదా సంప్రదించాలన్నారు.కరీంనగర్ లోని బీసీ స్టడీసర్కిల్ కార్యాలయలో ఆఫీస్ వేళల్లో నేరుగా సంప్రదించాలన్నారు.

హిందు ధర్మాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలి

- మహా కుంభమేళ వారణాసి యాత్రకు బయలుదేరిన తొర్రూర్ మండల 41వ రోజు దీక్ష ధరించన శివ స్వాములు
- గురుస్వామి టేకు సమ్మయ్య మేనేజ్మెంట్ తూర్పాటి శివగోపాల్ తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ పస్తం సాంబ ఆధ్వర్యంలో రెండు యాత్రలు సక్సెస్

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఫిబ్రవరి 04: హిందు ధర్మాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలి గురుస్వామి టేకు సమ్మయ్య మేనేజ్మెంట్ తూర్పాటి శివగోపాల్ తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ పస్తం సాంబ అన్నారు.గురుస్వామి టేకు సమ్మయ్య మేనేజ్మెంట్ తూర్పాటి శివగోపాల్ తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ పస్తం సాంబ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీన మహా కుంభమేళలో వసంత పంచమి సందర్భంగా గంగా యమునా సరస్వతి త్రివేణి సంఘంలో 144 సంసారం ఒకసారి వచ్చే మహా కుంభమేళ స్నానం చేయడానికి బయలుదేరిన తొర్రూర్ శివ స్వాములు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ ధర్మంలో ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి అన్నదమ్ముల మన హిందూ ధర్మాన్ని మనం కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా రెండు యాత్రలు సక్సెస్ అవ్వడం చాలా సంతోష దగ్గ విషయం అని అన్నారు. శివస్వాములు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాల కలల బడ్జెట్

- అన్నివర్గాల ప్రజలకు వారి సమస్యలు పరిష్కరించేలా ఈ బడ్జెట్
- ప్రజలలో కాంగ్రెస్‌పై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కొత్త నాటకానికి తరలేపిన కాంగ్రెస్ పార్టీ

తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 4: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు ప్రధాని మోదీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 - 26 లో ?12 లక్షల రూపాయల వార్షిక ఆదాయం పై పన్ను రద్దు చేస్తూ ప్రకటించినందుకు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాజా ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు నెక్కొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నాయిని అనూష- అశోక్ అంబేద్కర్ సెంటర్ వద్ద మనదేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలలో కాంగ్రెస్ పై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కొత్త నాటకానికి తెర లేపిందని కాంగ్రెస్ పార్టీ ధ్వజం మెత్తారుఈదేశాన్ని ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ నాయకులు బడ్జెట్ మీద కనీస అవగాహన లేకుండా మాట్లాడి సరికాదని ఇన్ని సంవత్సరాలు పాలన చేసిన కాంగ్రెస్ పార్టీకి దేశ బడ్జెట్ రాష్ట్రాల వారీగా ఉండదు అని లేకపోవడం బాధాకరంగా ఉంది అని దేశ ప్రజల కుటుంబాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పనిచేస్తున్నారు .కాంగ్రెస్ పార్టీ 70 ఏండ్లు అధికారంలో చేయలేని పనులు ఈరోజు నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం చేస్తుంది అనే అక్కసుతో కాంగ్రెస్ నాయకులు బిజెపి పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు అని,తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఖజన ఖాళీ అయిందని ఈరోజు కొత్త వేషంతో రోడ్ల మీదకు వచ్చారని బిఆర్ఎస్ పాలనను ప్రజలు తిరస్కరించి, మళ్లీ వద్దు అనుకొని గతి లేక కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే,ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ చేయి ఫ్రాక్చర్ అయింది అని,ఇక రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఎన్నుకోని బిజెపిని అధికారంలోకి తేవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల సీనియర్ నాయకులు దామరచర్ల రామారావు శ్రీరంగం శ్రీనివాస్,తాళ్లూరి లక్ష్మయ్య,పింగిలి మోహన్ రెడ్డి, శ్రీరంగం సంపత్,రాంపల్లి రాజగోపాల్, కాసు మల్లికార్జున్,లొడియా శ్రీనివాస్,సుదానపు సారయ్య,సూత్రపు శ్రీనివాస్, గుగులోతు నరేష్,బొమ్మన పెల్లి జయప్రకాష్, దొనికే అశోక్,వీరస్వామి,భానోత్ వెంకన్న,కుడికాల సుధీర్,సొల్లేటి రాజు,తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గు పండ్ల వ్యాపారుల సంగం నూతన కమిటీ ఎన్నికలు

తొలి అక్షరం/కొందుర్గు, ఫిబ్రవరి04: రంగారెడ్డి జిల్లా,కొందుర్గు మండలం పండ్ల వ్యాపారుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం షాద్నగర్ నియోజకవర్గం పండ్ల వ్యాపారుల సంఘం గౌరవ అధ్యక్షులు జంగయ్య స్వామి, నియోజకవర్గ అధ్యక్షులు ఎండి వసీం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీ అధ్యక్షులుగా భారతమ్మ, ఉపాధ్యక్షులుగా గోపాల్, ప్రధాన కార్యదర్శిగా శాంతమ్మ, సహాయ కార్యదర్శిగా రుక్ముద్దీన్, కోశాధికారిగా ఫక్రుద్దీన్, సభ్యులుగా సత్యమ్మ, చాందిని, కలమ్మ, సిరిగిద్ద పద్మ, దిద్దెల పద్మ, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అనంతరం జంగయ్య స్వామి మాట్లాడుతూ సంగం నిర్ణయాలకు కట్టుబాటులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందామని సూచించారు. సంఘం ప్రతి ఒక్కరికి సంఘం అండగా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వీఆర్ఏ వారసులందరికీ ఉద్యోగాలు కల్పించాలి: మండల నాయకులు మోహన్

తొలి అక్షరం/నరసింహుల పేట, ఫిబ్రవరి 4: జీవో నెంబర్ 81, 85 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏవారసులందరికీ ఉద్యోగాలు కల్పించాలి. గత ప్రభుత్వం 20500 మంది వీఆర్ఏలు ఉంటే August 10- 2023 తారీకున 16700 మందికి ప్రమోషన్లు ఇచ్చింది. మిగిలిపోయిన 61 సంవత్సరం పైబడిన 3797 మంది వీఆర్ఏ లకు ఎలాంటి ప్రమోషన్లు ఇవ్వలేదు. అని వీఆర్ఏల ఆ సంఘం నాయకులు మోహన్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్నా గాని మాపై ఎలాంటి స్పందన చూపించడం లేదు దీని కోసమై ప్రతి ఒక్క ఎమ్మెల్యేలను, మంత్రులను మినిస్టర్లను, పలుమార్లు కలిసినా గానీ ఎలాంటి ఫలితం లేదు మంగళవారం హైదరాబాదులోని మంత్రుల క్వార్టర్స్ వద్దకు వెళ్లడం జరిగింది. వెళ్లినటువంటి 61 సంవత్సరం పైబడిన వీఆర్ఏ వారసులను పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించినారు. అక్రమంగా అరెస్టు చేసినటువంటి మా వీఆర్ఏ వారసులను బేషరతుగా విడుదల చేయాలని నరసింహుల పేట మండలం 61 సంవత్సరం పైబడిన వీఆర్ఏవారసులుగా ప్రభుత్వం స్పందించి అరెస్టు చేసిన వాళ్లందర్నీ విడుదల చేయాలని ఆయన కోరారు చేశారు ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ, మల్లయ్య, బిక్షం,వెంకన్న కోరుతున్నాము.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి: ఎస్సై సురేష్

తొలి అక్షరం/నరసింహుల పేట ఫిబ్రవరి 4: జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పోలీసులకు సహకరించాలని స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ అన్నారు మండలంలోని పడమటి గూడెం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో గ్రామ ప్రజలు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రచారాలు ముగిసే వరకు ఎన్నికల రోజున అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఘర్షణలకు, గొడవలకు పాల్పడవద్దన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దష్టికి తీసుకురావాలన్నారు. పోలింగ్ ఏజెంట్లుగా విద్యావంతులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఘర్షణలను ఎవరు ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ముఖ్యంగా యువతను అదుపులో ఉంచుకోవాలన్నారు. ఓటర్లను భయపెట్టకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఓట్లు అభ్యర్థించాలన్నారు. పోలీసు సిబ్బందికి అన్ని విధాల సహకరించాలన్నారు. ఎన్నికల రోజున పోలింగ్ కేంద్రంలో తుది నిర్ణయం పోలింగ్ ఆఫీసర్ దే అని వారి ఆదేశానుసారం నడుచుకోవాలన్నారు. మీకు న్యాయం జరగలేదనిపిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కొత్త వ్యక్తులను గ్రామాలలోనికి రానివ్వకూడదన్నారు. గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు

7న పర్యావరణ సదస్సును జయప్రదం చేయండి

- ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి4: ఈ నెల 7న పర్యావరణ సదస్సును జయప్రదం చేయాలని ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర పిలుపునిచ్చారు.మంగళవారం హైదరాబాదులో ప్రపంచ పర్యావరణ సంస్థ స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఈ నెల 7న ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర,ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి ఆధ్వర్యంలో హెచ్ఎండ్ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలో ఉదయం 10గంటలకు ఏర్పాటు చేసిన సదస్సులో అమెరికా నుంచి ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి ప్రపంచ పర్యావరణ సంస్థ సలహాదారులు రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య,ప్రపంచ పర్యావరణ సంస్థ సలహాదారులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సలహాదారులు చంద్రకుమార్, రాచకొండ డిసిపి,తెలంగాణ జర్నలిస్ట్ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు,కోశాధికారి భారత ప్రభుత్వ ఆహార పంపిణీ సలహాదారులు సభ్యులు రెజ్వన్,ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి,ప్రశాంత్ యాదవ్,మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల హెడ్మాస్టర్ నాగభూషణం,హైదరాబాద్ జిల్లా ఆర్డీవో రామకృష్ణ,హెచ్ అండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ హరీష్, వివిధ రంగాల పర్యావరణ ప్రేమికులు,పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయబోతున్నారనీ వారు తెలిపారు.పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అంటే దైవాన్ని సంరక్షించుకోవడమే అన్న లక్ష్యంతో ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

ఇన్ఫోసిస్ సి.ఎస్.ఆర్. ప్రాజెక్టు తరపున యువతి యువకులకు, వికలాంగులకు ఉద్యోగ అవకాశాలు

తొలి అక్షరం/ఫిబ్రవరి4,(నర్సంపేట): ఇన్ఫోసిస్ సి ఎస్ ఆర్ ప్రాజెక్టు తరపున నర్సంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాలకు నిరుద్యోగ యువతి యువకులు మరియు వికలాంగులు 18 నుండి 26 సంవత్సరాలు కలిగిన పదవ తరగతి,ఇంటర్, డిగ్రీలో,ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి ని విద్యార్థులకు రిటైల్ సేల్స్,టాలి, బేసిక్ ఐటీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు ఉచితంగా శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అని అలాగే శిక్షణ 20 రోజులు ఉంటుంది అని శిక్షణ అనంతరము ఉద్యోగం ప్రైవేట్ లో 100% కలిగించుటకు సంస్థ ద్వారా సహకారం కూడా ఉంటుందని తెలియజేయడం జరిగింది. కాబట్టి ప్రతి బ్యాచ్ లో శిక్షణ కొరకై 35 మంది నుంచి 40 వరకు గల యువతి యువకులు మరియు వికలాంగులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకొని ఉపాధి పొందవలసిందిగా తెలియ జేయ డం జరుగుతుంది.అని ప్రాజెక్టు మేనేజర్ రమేష్ నాయక్ తెలియజేశారు.ఈ సందర్భంగా సంప్రదించాల్సిన నెంబర్లు మరియు ఆఫీసు 9959960784 సంప్రదించవచ్చు

ఎన్‌హెచ్‌ఆర్‌సి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా నర్మెట యాదగిరి

● నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

తొలి అక్షరం/ఫిబ్రవరి 4, (నర్సంపేట): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా నర్మెట యాదగిరి ని నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందించినట్లు వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్ తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన సామాజిక ఉద్యమకారుడు నర్మెట యాదగిరిని గుర్తించి ఈ పదవిని అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన నర్మెట యాదగిరి మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్, రాష్ట్ర కమిటీ సభ్యులు గోరపూడి భాస్కరరావు, గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి కోమాండ్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రవి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్, నల్లబెల్లి మండల అధ్యక్షులు కిషోర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం నిజాయితిగా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

సుజీవన్ వావిలాలకు ఘనంగా సన్మానం

● బ్రాహ్మణ పరిషత్ షాద్నగర్ పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైనందుకు సన్మానించిన భాగ్యనగర్ రాఘవేంద్ర కాలనీవాసులు

తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి04: షాద్ నగర్ పట్టణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సుజీవన్ వావిలాల ను సన్మానించిన భాగ్యనగర్ కాలనీ రాఘవేంద్ర కాలనీ వాసులు అన్నయ్య రంగయ్య మంతెన రమేష్ రమేష్ సల్మాన్ షోయబ్ మహేష్ ఇంతియాజ్ తదితరులు. పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడైన వావిలాల సుజీవన్ రాజకీయపరంగా సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాడని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుంటూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని అలాంటి వ్యక్తిని బ్రాహ్మణ పరిషత్ షాద్నగర్ పట్టణ అధ్యక్షునిగా నియమించడం చాలా సంతోషంగా ఉందంటూ, ఆయనను సన్మానించడం ఆయన పట్ల మాకు ఉన్న అభిమానాన్ని చాటుతుందని, భగవంతుని ఆశీర్వాద బలంతో ఆయన మరిన్ని ఉన్నత పదవుల్లో కొనసాగాలని, అత్యంత ఉజ్వలమైన భవిష్యత్తును భగవంతుని దీవెనలతో ఆయన పొందాలని భాగ్యనగర్ రాఘవేంద్ర కాలనీ కాలనీవాసులు ఆకాంక్షించారు.

పార్టీల కతీతంగా ప్రజాహితం కాంగ్రెస్ ప్రజా పరిపాలన

● మండల అధ్యక్షుని చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

తొలి అక్షరం/నెక్కొండ , ఫిబ్రవరి 4: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామపంచాయతీకి చెందిన తొగరు శ్రీకాంత్ సన్నాఫ్ పెద్ద దూడలు ఈ మధ్యలో అనారోగ్యానికి గురై హాస్పిటల్లో పెద్ద మొత్తంలో వైద్య నిమిత్తం ఖర్చు కావడం జరిగింది. తొగరు శ్రీకాంత్ కు తోడుగా పార్టీల కతీతంగా నర్సంపేట శాసనసభ సభ్యులు అభివృద్ధి ప్రదాత దొంతి మాధవరెడ్డి అజ్ఞానుసారం నర్సంపేట పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి సహాయ సహకారాలతో కాంగ్రెస్ ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతను అందించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్న కోర్పోల్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గంగపురి చంద్ర మౌగిలి గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా అన్ని సంక్షేమ పథకాలను అందే విధంగా కాంగ్రెస్ ప్రజా పరిపాలన కొనసాగుతుందని, ఏ ఒక్కరి చెక్కులను గాని, ఇండ్లను గాని, సంక్షేమ పథకాలను గాని,ఆపేటువంటి హక్కు గాని, బాధ్యత రాహిత్యం గాని,కాంగ్రెస్ ప్రభుత్వం లో కచ్చితంగా ఉండదని, ఆ విధంగా అపోహ పడేటువంటి మిగతా గ్రామంలో ఉన్న వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులకు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద 33 వేల రూపాయల చెక్కును నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భక్కీ అశోక్ చేతుల మీదుగా చిన్న కొర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్విలో డైరెక్టర్ గంగపూరి చంద్రమౌళి గౌడ్ చేతుల మీదుగా అదే విధంగా ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్, పులి రంజిత్ మాజీ వార్డు మెంబర్, పులి రాజు, కొయ్యడ రాజు, పడాల రాజ్ కుమార్, బత్తిని ఎల్లయ్య లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దుర్గమ్మ పూజలో పాల్గొన్న జాన్సమ్మ

పెద్దవంగర, ఫిబ్రవరి 4(తొలి అక్షరం): మండలంలోని పోచారం గ్రామం రేఖ్య తండాలో దుర్గమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించిన తండా ప్రజలు.మండలంలోని పోచారం గ్రామం రేఖ్య తండాలో జరిగిన దుర్గమ్మ పండుగ వేడుకలకు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దుర్గమ్మ పండుగ అనేది భక్తి, ఆధ్యాత్మికత, సంస్కృతి కలయిక. అమ్మవారి కృపతో మన గ్రామాలు అభివృద్ధి చెందాలి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి" అని అన్నారు.గ్రామ దేవతల పూజలు మనకు ఆధ్యాత్మిక శాంతిని, నూతన ఉత్సాహాన్ని ప్రసాదిస్తాయి. ఈ పండుగను గ్రామస్థులందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ఎంతో ఆనందదాయకం" అని చెప్పారు.ఎమ్మెల్యే నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరింత మంది ప్రజలకు అందించేందుకు నా పూర్తి సహాయ సహకారం ఉంటుంది అని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమం లొ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్. ఉపాధ్యక్షుడు రంగు మురళి. మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు.ఎస్ టీ సెల్ అధ్యక్షులు సీతరాములు.గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల యాకయ్య.సీనియర్ నాయకులు కాలేరు కరుణాకర్. మాజీ ఎంపీటీసీ దంతలపెల్లి రవి బానోత్ వెంకన్న.బండారి వెంకన్న.తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో కాన్సర్‌పై అవగాహనా సదస్సు

తొలి అక్షరం/ఫిబ్రవరి 4 (నర్సంపేట): ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట (అటానమస్)లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన జువాలజీ విభాగం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డి మోహన్ దాస్ హాజరై, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్యాన్సర్ రావడానికి గల కారణాలు తెలియజేస్తూ యువత యొక్క మారుతున్న జీవన శైలీ మార్పులలో ఆహారపు అలవాట్లు, ధూమపానం, గుట్కా, మద్యం, శారీరక శ్రమ లేకపోవడం, కాలుష్యంతో పాటు పంటలో అధిక రసాయనాలు వాడడం వంటి చర్యల వల్ల క్యాన్సర్ బాధితులు అధికం అవుతున్నారని, కావున విద్యార్థులు వాటిపై అవగాహన కలిగి ఉండాలని తమతో పాటు సమాజానికి విషయాలు తెలియజేయాలని తెలిపారు. టెక్నాలజీ పెరగడం కారణంగా క్యాన్సర్ యొక్క చికిత్స విధానంలో రేడియాలజీ,కీమోథెరోపి వంటి నూతన పద్ధతులు వచ్చి కొంత ఉపశమనాన్ని కలిగించాయని, కావున బాధితులు ఎవరు భయపడకూడదని చికిత్సను ధైర్యంగా తీసుకోవాలని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్యాన్సర్ పై అప్రమత్తంగా ఉండాలని తోటి వారికి దీని మీద అవగాహన కలిగించాలని మరియు మంచి ఆహారపు అలవాట్లను కలిగిఉండాలని తెలియజేశారు. జువాలజీ విభాగం అధిపతి డా.బి.గ్లోరీ మాట్లాడుతూ క్యాన్సర్ యొక్క బాధితులు అధికమవ్వడానికి ముఖ్య కారణం క్యాన్సర్ మీద అవగాహన లేకపోవడం వల్లేనని అందులో భాగంగానే ఇలాంటి కార్యక్రమాల ద్వారా చైతనపరిచి క్యాన్సర్ ని నిర్మూలించడానికి తమ విభాగం ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. జువాలజీ విభాగం నుండి అధ్యాపకులు ఎండీ నిజాం,లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా. బైరి సత్యనారాయణ, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.కే సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్ కమలాకర్, స్టాఫ్,సెక్రటరీ డాక్టర్.ఎం. సోమయ్య,ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్.డాక్టర్,రాంబాబు, రహీముద్దీన్,డా. సంధ్య,డా. రాజీరు,డా. భద్రు,ఆర్. రుద్రాణి,డా.బి. గాయత్రి,ఎస్. రజిత,డా. పూర్ణచందర్, వీరన్న,రమేష్, మాధవి,భార్గవి, శ్రీనివాస్,రాకేష్,దేవేందర్,దివ్య,ఏ.ఓ.అనిత, ఆఫీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

సింగపూర్ చేరుకున్న షాద్నగర్ అధ్యాపకుడు డాక్టర్ రవీందర్ రెడ్డి

● దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రొఫెసర్లు, నిపుణులు

తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి04: సింగపూర్ లో జరుగుతున్న అంతర్జాతీయ సెమినార్ కు షాద్నగర్ కు చెందిన డాక్టర్ రవీందర్ రెడ్డి మరియు భారతదేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రొఫెసర్లు ఈరోజు సింగపూర్ చేరుకోవడం జరిగింది. సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రతినిధి ప్రొఫెసర్ థాం షాంగై అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ లో కలుసుకోవడం జరిగింది. ఇండియా తరపున అసిస్టెంట్ ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి క్లైమేట్ మెడిగే షన్ పైన , శ్రీ అరబిందో ఆర్గనైజేషన్ ఇండియా ప్రెసిడెంట్ ఫోఖ్,నాగాలాండ్ కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ బాలయోగి ఉన్నత విద్యలో సస్టైనబుల్టీ మీద, మహారాష్ట్ర నుంచి డాక్టర్ సకినాఈటబుల్ కాస్మెటిక్స్ పైన, అలాగే వ్యవసాయ రంగంలోని మార్పుల పైన పేపర్లు ప్రజెంట్ చేయబోతున్నారు. అలాగే సింగపూర్ యూనివర్సిటీ ప్రతినిధి థాం మాట్లాడుతూ సింగపూర్ విశ్వవిద్యాలయాలు ఉన్నత విద్యలో అవకాశాలు ఉపాధిలో అనే అంశం పైన గ్రూప్ డిస్కషన్ కూడా ఉంటుందని పేర్కొన్నారు.

గంధంపల్లి సెంటర్లో తుమ్మల యుగేందర్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

తొలి అక్షరం/బయ్యారం, ఫిబ్రవరి 4: మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో గంధంపల్లి సెంటర్ ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కుమారుడైన తుమ్మల యుగేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కొత్తపేట ఉమ్మడి 4 గ్రామపంచాయతీల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. చాగర్లమూడి, భాస్కర్ భూక్య,ప్రవీణ్ నాయక్ బోడ, గణేష్ కొల్లిపాక,రవి బొమ్మకంటి,రాంబాబు చల్ల, సురేష్ దారా, రఘుపతి మరికంటి,శ్రీను భూక్యా, గోపి కార్యకర్తలు పాల్గొన్నారు

లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

● నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ పంట సాగు పూర్తి చేయాలి ● ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ సౌకర్యం కల్పన వేగవంతం చేయాలి ● ప్రతి మండలంలో అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి ● ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్, ఎరువుల లభ్యత పై రివ్యూ నిర్వహించిన కలెక్టర్

తొలి అక్షరం/పెద్దపల్లి, ఫిబ్రవరి -04: జిల్లాలో లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్,ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి ప్రస్తుత సంవత్సరంలో మన జిల్లాలో 750 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ జరిగిం దని, ఈ సంఖ్యను నిర్దేశిత లక్ష్యం మేరకు 1000 ఎకరాలకు తీసుకొని పోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతి పై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దాని సాధన కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో పెద్ద రైతులను ముందుగా లక్ష్యం చేసుకొని, ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తూ, వారిలో ఉన్న భూమిలో కొంత మేర ఆయిల్ పామ్ కు డైవర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిప్ట్ కు డీడీ లు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. మ ప్రతి మండలంలో అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలని, ఎక్కడ ఎటువంటి కొరత రావడానికి వీలు లేదని అన్నారు. మండలంలో ప్రైవేట్ వ్యాపారుల వద్ద ఉన్న స్టాక్ తనిఖీ చేస్తూ ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎరువుల కొరత సంబంధించి ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే స్పందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పంటల క్రాప్ బుకింగ్ పకడ్బందీగా పూర్తి చేయాలని, ఏం పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు అవుతున్నాయో పక్కా వివరాలు మన వద్ద ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ద

కాసిపేటలో పెద్దపులి సంచారం

- భయాందోళనలో ప్రజలు

తొలి అక్షరం/కాసిపేట: మంచిర్యాల జిల్లా కాసిపేట పెద్దన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలో దుబ్బగూడెం గ్రామ శివారు లో గత 5రోజులుగా పులి సంచరిస్తుందన్న భయంతో ఆందోళన చెందుతున్న గ్రామస్తులు, నేడు రైతులకు ప్రత్యక్షంగా కనిపించడంతో మరింతా భయాన్దోళన లో బిక్కుబిక్కు అంటూ జీవనం సాగిస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు వెంటనే చర్యలు ప్రారంభించిపులి నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

ఈటెల రాజేందర్‌పై అసత్యలు నమ్మద్దు

మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి

తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి, ఘట్కేసర్, ఫిబ్రవరి 04: ఈటెల రాజేందర్ పై అసత్యలు నమ్మద్దు అని వై యస్ ఆర్ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రజలకోసం అన్ని సమస్యల పై నిరంతరం పోరాటాలు చేస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పై కుతంత్ర రాజకీయ ప్రచారాలు చేస్తున్న వారిని హెచ్చరించారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి కుట్రలు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ పనులను పరిశీలించిన కలెక్టర్

తొలి అక్షరం/కోరుట్ల ఫిబ్రవరి 4: మంగళవారం జిల్లా కలెక్టర్ బి స త్యప్రసాద్ మెట్ పల్లి శివారు మల్ల న్న గుడి వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ పనులను పరిశీలిం చినారు కలెక్టర్ మాట్లాడుతూ మి షన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ పను లను తొందరగా పూర్తి చేసి ప్రజ లకు నీరు అంది ఇవ్వాలని ఆదేశిం చినారు ప్రతి ఇంటికి శుద్ధమైన తా గునీరు అందించడమే లక్ష్యం గా ప్ర భుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ అ న్నారు లీకేజ్ మరమ్మ తులను వేగ వంతంగా పూర్తి చేయాలని తెలిపినారు. ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ మున్సిపల్ కమిష నర్ టి మోహన్ ఎమ్మార్వో ఆర్ శ్రీ నివాస్ మిషన్ భగీరథ ఈ ఈ శేఖ ర్ రెడ్డి ఏ ఈలు జ్ఞానేశ్వర్ మల్లేష్ మున్సిపల్ ఏఈ తిరుపతి ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ముజీ బ్ ఇతర అధికారులు పాల్గొన్నారు

ఖనిలో పుస్తకాల ఆవిష్కరణ...

తొలి అక్షరం/గోదావరిఖని: ఫిబ్రవరి 04: గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో బుద్ధుడు నుంచి గద్దర్ వరకు మరియు అస్పృశ్య యోధుడు అనే పుస్తకాలను ముఖ్య అతిథులు ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ లు ఆవిష్కరించారు. బొజ్జ బిక్షమయ్య రామగుండం పారిశ్రామిక ప్రాంత కార్మిక నాయకుడిగా వామపక్ష భావజాలం నుండి బుద్ధిజం, రచయిత వైపు నడిచిన ఆయన జీవిత చరిత్రను వివరించిన తీరును కార్మిక ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకుడి తీరును వక్తలు ప్రశంసించారు. బివివి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తకాల రచయితలు బొజ్జ బిక్షమయ్య, కాలువ మల్లయ్య లు...పుస్తకాల పై సమీక్ష ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.అరసం నాయకులు వేల్పుల నారాయణ, సిఐటియు రాజారెడ్డి, ఐఎన్టియుసి నరసింహారెడ్డి, ధర్మపురి, ఏఐటీయూసీ నాయకులు స్వామి సీనియర్ జర్నలిస్ట్ మాదాసు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో రథసప్తమి వేడుకలు..

తొలి అక్షరం/హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మంగళవారం రథసప్తమి సందర్భంగా విద్యార్థులచే సూర్య నమస్కారాలు, ఆసనాలు,యోగ కార్యక్రమాలు నిర్వహించారు.ప్రత్యేక ఆహ్వానితులుగా విభాగ ఉపాధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి, వాసవి క్లబ్ వనిత, సిద్దిపేట జిల్లా గోమాత అధ్యక్షురాలు రాగి కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికి ప్రత్యక్ష దైవం సూర్య నారాయణుడని,ప్రతి ఒక్కరు తప్పక సూర్య నమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, ఆహ్లాదకరంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గట్టు రమాదేవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కాలేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినిల అవస్థలు...! ● అరకుర వసతులు .... అనేక సమస్యలు.... ● మహిళా వార్డెన్ లేక ఇబ్బందులు... ● తక్షణమే ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా వార్డెన్ నియమించాలి ● పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్

తొలిఅక్షరం/బయ్యారం, ఫిబ్రవరి 4: భవిష్యత్తు మీద ఎంతో ఆశతో ఉన్న చదువులు చదవాలని ఊరుగాని ఊరు వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థినిలు ఎంతో అవస్థ పడుతున్నారు. మహబూబాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో అరకొర వసతులు అనేక సమస్యలతో విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో గదులు లేక ఆపరిశుభ్రంగా ఉన్న గదులు వాష్ రూంలలో దుర్గంధం భరించలేక త్రాగడానికి, స్నానాలకు నీళ్లు లేక అవస్తులు పడుతున్నారని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానిలో గత రెండు సంవత్సరాల క్రితం జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో ఐటీడీఏ కు చెందిన భవనంలో తరగతులు హాస్టల్ నిర్వహిస్తున్నారు. మొదటి రెండో సంవత్సరం కలిపి సుమారు 200 మంది విద్యార్థులు విద్యాసభ్యసిస్తున్నారు. వందల మందికి పైగా ఉన్న విద్యార్థినిలకు అద్దె భవనంలో హాస్టల్ వసతి కల్పించారు హాస్టల్లో కనిస్తా సౌకర్యాలు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హాస్టల్లో గత అనేక రోజులుగా నీళ్లు సరిగా రావడం లేదు. హాస్టల్ కు ప్రత్యేక బోరు బావి గాని లేకపోవడంతో మిషన్ భగీరథ నీటిని ఉపయోగించవలసిన దుర్మార్గమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మిషన్ భగీరథ కుళాయిల నీళ్లు రెండు రోజులకు ఒకసారి రావడంతో నీళ్లు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బాలికల స్నానానికి హాస్టల్ బయట ఉన్న బోరింగ్ వద్దకు బకెట్లతో వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపరించింది అని అన్నారు. దీంతోపాటు రాత్రి కూడా త్రాగడానికి నీళ్లు కూడా సరిగా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాష్ రూమ్ లో నీళ్లు సరిపోక దుర్గంధం వెదజల్లుతుంది. హాస్టల్ గదులను వాష్ రూంలను వారానికొక్కసారి కూడా శుభ్రం చేయడం లేదని తెలిపారు. ఫ్యాన్లు సరిగా లేవని, అంతేగాక హాస్టల్ విద్యార్థులకు మెస్ లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. మెస్ లో ఉదయం అల్పాహారం సరిగా పెట్టడం లేదు చివరిగా వచ్చిన వారికి అల్పాహారం సరిపోవడం లేదని అన్నారు. మెస్ లో కేవలం ఒక కూర సాంబార్ పెరుగు మాత్రమే ఇస్తున్నారు. ఫ్రై కూరగాయలు స్నాక్స్ పండ్లు ఇవ్వడం లేదు. విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాల లేకపోవడంతో ల్యాబ్ సౌకర్యం లేకపోవడంతో ప్రాక్టికల్స్ చేయడం లేదని తెలిపారు. కేవలం థియరీ తరగతులు మాత్రమే నిర్వహిస్తున్నారు. ప్రాక్టికల్స్ తరగతులు నిర్వహించడం లేదు. దీంతో విద్యార్థులలో బయాందోళన నెలకొంది. కళాశాలలో ఒక్కొక్క సంవత్సరంలో నాలుగు గ్రూపులు నిర్వహిస్తున్నారు. కళాశాలలో సిఎస్ఈ, ఈఈఈ , ఈసీఈ, సిఎస్ సిబి నాలుగు కోర్స్ లు నిర్వహిస్తున్నారు. హాస్టల్ రూమ్ లో సరిపోను లేకపోవడంతో ఒక్కొక్క రూమ్లో పదిమంది నుంచి 15 మంది బాలికలను కేటాయిస్తున్నారు. బాలికల సౌకర్యాలు చూసుకోవడానికి మహిళా వార్డెన్ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం హాస్టల్లో ఏఎన్ఎం సౌకర్యం కూడా లేదని తెలిపారు. ఈ ఏడాది హాస్టల్ను ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావులు సందర్శించి పరిశీలించారు. మీకు సమస్యలు ఉన్న చెప్పండి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు కానీ హాస్టల్ సమస్యలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ప్రిన్సిపాల్ కు విన్నవించినప్పటికీ చూద్దాం అంటున్నారే తప్ప పూర్తిస్థాయిలో సమస్యలకు పరిష్కారం అయ్యేటట్టు చూడట్లేదు. ఊరికి దూరంగా మనుషుల సంచారం లేకుండా ఉన్న హాస్టల్కు సెక్యూరిటీ కల్పించాలని నీటి సమస్యలు పరిష్కరించాలని ప్రయోగశాల రూపొందించాలని మహిళా వార్డెన్ ను నియమించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ డిమాండ్ చేశారు.

ఎలికట్టలో విగ్రహాల ఆవిష్కరణకు నీలం మధు ముదిరాజ్‌కు ఆహ్వానం

● ఇదే నెల 9వ తేదీన పండుగల సాయన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ

● పండగ సాయన్నను, మహాత్మ జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి

● మెదక్ నేత నీలం మధు ముదిరాజ్

● అందరూ ఐక్యంతో ముందుకెళ్లాలి

● గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్

తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి04: పేదల కోసం పోరాడిన గొప్ప యోధుడు, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న, ఎంతోమంది పేద విద్యార్థుల కోసం విద్యను అందించాలని పరితపించిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని మెదక్ కంటెస్టెడ్ ఎంపీ, కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈనెల 9న ఫరూక్ నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో నిర్వహించే పండగ సాయన్న, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ వేడుకలను గ్రామ ముదిరాజ్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ముదిరాజ్ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన నాయకులు మంగళవారం నీలం మధు ముదిరాజ్ నివాసానికి వెళ్లి ఆయను మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహాల ఆవిష్కరణ వేడుకలకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ ఆహ్వానానికి సంతోషం వ్యక్తపరుస్తూ ధనవంతులతో పోరాడి పేదలకు సాయం చేసిన గొప్ప పోరాట యోధుడు పండుగ సాయన్న అని, ఆయన ఖ్యాతిని మరింతగా పెంచే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలని, ముదిరాజుల హక్కులను సాధించే వరకు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ముదిరాజ్ లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని ఆయన కొనియాడారు. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారని అన్నారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ ను పలువురు ముదిరాజ్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తలారి మల్లేష్ ముదిరాజు గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు వెళ్లాలని అన్నారు. షాద్ నగర్ తాలూకా సంఘం అధ్యక్షులు మంగ వెంకటేష్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి సమాజంలో తోటి వారిని గౌరవిస్తూ మంచి నడవడికతో జాతి చైతన్యం కోసం అడుగులు వేయాలని అన్నార. తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ షాద్నగర్లో నిర్వహించిన పండుగ సాయన్న కార్యక్రమం ఎంతో విజయవంతంగా చేశారు అదేవిధంగా అదే స్ఫూర్తితో మహల్ ఎలికట్ట పాలమూరు ప్రజా వీరుడు ఆపద్బాంధవుడైన నిరుపేదల దేవుడిగా పిలవబడిన పండుగ సాయన్న జ్యోతిని అఖండ జ్యోతిగా వెలిగించాలని గ్రామ గ్రామం నియోజకవర్గ జిల్లా రాష్ట్రస్థాయిలో ఇది ఒక ప్రభంజనం గా పండుగ సాయన్న వారసులుగా జాతి చైతన్యం ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇదే స్ఫూర్తితో ప్రతి గ్రామాలలో పండుగసాయన వేడుకలు జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ తాలూకా మరియు మహల్ ఎలికట్ట గ్రామ పెద్దలు బైరముని మల్లేష్ ముదిరాజ్, చౌదరిగుడా మండల అధ్యక్షులు గుర్రంపల్లి మల్లేష్ ముదిరాజ్ తాలూకా ప్రధాన కార్యదర్శి పూజారి మల్లేష్ కోశాధికారి కొండే యాదయ్య ముదిరాజ్ మంగ అశోక్ ముదిరాజ్ తాలూకా యువత ఉపాధ్యక్షుల సభ్యులు పిట్టల అంజన్న ముదిరాజ్ నీరటి శివ ముదిరాజ్ చౌడపురం భీమయ్య ముదిరాజ్ ఎలికట్ట అధ్యక్షులు యువత ప్రధాన కార్యదర్శి ఢిల్లీ శివ ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు కే వేణుగోపాల్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు మరియు గ్రామ పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షునికి పుట్టినరోజు వేడుకల్లో పిఎసిఎస్ చైర్మన్

తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 4: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు సంగని సూరయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ మండలం తొలిఅక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్, పబ్బతి సుధాకర్ (ప్రజా గొంతుక) రిపోర్టర్ నెక్కొండ మండలం అదే విధంగా ఈ వేడుకలు నెక్కొండ పి ఎ సి ఎస్ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి, చల్లా కిషన్ రెడ్డి, గరికపాటి కృష్ణారావు, రావుల భాస్కర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న, వార్డు మెంబర్ల ఫోరం మాజీ రాష్ట్ర కార్యదర్శి తోట సాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, నెక్కొండ పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు, యూత్ నాయకులు ఈదునూరి శ్రీనాథ్, కందిమల్ల కరుణాకర్, మడత వెంకన్న, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

పట్టణ గౌడ సంఘ అధ్యక్షులుగా ఎన్నికైన కక్కెర నాగయ్య

● గౌడ సంఘ సభ్యుల సమక్షంలో శాలువాతో సత్కరించిన కారెంగుల సురేష్

తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 4: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కక్కెర్ల నాగయ్య నెక్కొండ పట్టణ గౌడ సంఘ అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసిన. నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, మరియు భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు సంగని సూరయ్య, కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, చల్లా కిషన్ రెడ్డి, గరికపాటి కృష్ణారావు, గీరగాని శ్రీనివాస్, కారింగుల సురేష్, ఈదునూరి యాకయ్య, కుడికాల సుధాకర్, మునిగె ప్రభాకర్, బొడ్డుపల్లి రాజు, దేవనబోయిన వీరభద్రయ్య, ఈదునూరి శ్రీనాథ్, మాతంగి రాజు, కందిమల్ల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఐటెం సాంగ్‌లో శ్రియ

యంగ్ హీరోల దగ్గర నుంచి సీనియర్ హీరోల వరకు అందరి సరసన సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది వయ్యారి భామ శ్రియ. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో స్టార్ హీరోలు కూడా ఈ అమ్మడి డేట్స్ కోసం ఎదురుచూసేవారు అప్పట్లో అంత బిజీగా గడిపింది శ్రియ. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి మెప్పించింది. నటనతో పాటు అందంలోనూ ఈ అమ్మడు అదరగొట్టింది. ఇక ఇప్పుడు నాలుగు పదుల వయసులోనూ శ్రియ తన అందాలతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం శ్రియ సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అడపదడపా సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ఆర్ఆర్ఆర్ సినిమాలో చిన్న రోల్ లో కనిపించింది. ఇక ఇప్పుడు భర్త కూతురితో సమయాన్ని గడుపుతుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. హాట్ హాట్ ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఇప్పుడు అంతగా అవకాశాలు లేక ఫ్యామిలీతో విదేశాల్లో గడుపుతోంది. ఇదిలా ఉంటే శ్రియ ఫామ్‌లో ఉన్నప్పుడు హీరోయిన్ గా చేస్తూనే స్పెషల్ సాంగ్స్ లోనూ మెరిసింది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరోసారి శ్రియ స్పెషల్ సాంగ్ లో కనిపించనుంది. ఓ స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ఆ హీరో ఎవరో కాదు తమిళ్ టాప్ హీరో సూర్య. సూర్య ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నారని తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది. సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్ లో విడుదల కానుంది. మే నెలలో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

రెండు సినిమాల నటనతోనే యమ క్రేజీ

ప్రస్తుతం ఈ క్రేజీ హీరోయిన్ పేరు టాలీవుడ్‌లో బాగా వినిపిస్తోంది. అలాగనీ ఈ ముద్దుగుమ్మ పెద్దగా సినిమాల్లో నటించలేదు. ఇప్పటివరకు కేవలం రెండంటే రెండు సినిమాల్లో హీరోయిన్ గా యాక్ట్ చేసింది. అందులో ఒకటి యావరేజ్ కాగా మరొకటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మూవీ. దీంతో ఈ అమ్మడికి సినిమా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మరో తెలుగు సినిమాలో ఈ అందాల తారకు అవకాశం దక్కించి. క సినిమాతో బ్లాక్ బస్టర్ కొట్టిన కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం కే ర్యాంప్ లో ఈ ముద్దుగుమ్మకు కథానాయికగా అవకాశం లభించింది. దీంతో ఈ బ్యూటీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకుంటోన్న ఆమె మరెవరో కాదు యుక్తి తరేజా. నాగ శౌర్య నటించిన రంగబలి మూవీతో తెలుగు సినిమాకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ మార్కో సినిమాతో పాన్ ఇండియా ఫేమస్ అయ్యింది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు కిరణ్ అబ్బవరం సినిమాలోనూ కథానాయికగా అవకాశం దక్కించుకుంది. దీంతో పాటు ఓ కన్నడ సినిమాలోనూ ఈ ముద్దుగుమ్మకు హీరోయిన్ గా ఛాన్స్ దొరికింది. హరియాణాలోని ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టింది యుక్తి తరేజా. చిన్న వయసులోనే మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. 2017లో ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ అందాల పోటీల్లో విజేతగా నిలిచింది. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో ఎమ్ టీవీ సూపర్ మోడల్ కాంటెస్ట్ లో పాల్గొనే అవకాశం దక్కించుకుంది యుక్తి. ఎలాగైనా ఈ ప్రతిష్ఠాత్మక టైటిల్ గెలవాలనుకున్న ఈ ముద్దుగుమ్మ డిగ్రీ పరీక్షలు ఎగ్గొట్టి కాంపిటీషన్ లో పాల్గొంది. విజేతగా నిలవకపోయినా నాలుగో స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమాల్లోకి రాక ముందు పలు టీవీషోస్, రియాలిటీ షోస్, మ్యూజిక్ వీడియోల్లో నటించింది యుక్తి తరేజా. ఆ తర్వాత రంగబలి తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. మార్కో సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు తెచ్చుకుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మకు ఓ రేంజ్ లో ఫాలోయింగ్ ఉంది. తను షేర్ చేసే గ్లామర్ ఫొటోస్, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుంది.

దూసుకుపోతున్న మీనాక్షి చౌదరి

ఇండస్ట్రీలో చాలా మంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోయారు. కొంతమంది స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నారు. కొంతమంది కొన్ని సినిమాలతోనే కనిపించకుండా పోయారు. ఇక మరికొంతమంది వరుస సినిమాలు చేస్తున్నారు. అయితే చాలా మంది భామలు వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ అదృష్టం కలిసి రాక హిట్స్ అందుకోలేకపోతున్నారు. మరికొంతమంది మాత్రం హిట్స్ తో దూసుకుపోతున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది. అంతే కాదు ఆ సినిమాలు 850 కోట్ల కలెక్షన్స్ రాబట్టాయి ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇప్పుడు స్టార్ హీరోలు కూడా ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? ఆమె ఎవరో కాదు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపిస్తుంది. ఆ భామ ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ మీనాక్షి చౌదరి. మీనాక్షి చౌదరి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ.. బిజీగా మారింది. అక్కినేని హీరో సుశాంత్ హీరోగా నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. తమిళ్ లో రీసెంట్ గా విజయ్ గోట్ సినిమాలో నటించింది. తెలుగులో వరుస హిట్స్ అందుకుంది. 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది ఈ చిన్నది. గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది. విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన ఈసినిమా 450 కోట్లకు వసూల్ చేసింది. ఈ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా చేసింది. మీనాక్షి హిట్ లిస్ట్‌లో చేరిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.బాక్సాఫీస్ దగ్గర రూ.100 కోట్ల వరకు రాబట్టింది. సంక్రాంతి కానుకగా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది మీనాక్షి సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇలా గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది.

వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేసి బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో వరుస హిట్స్ తో దూసుకుపోతున్నాడు. దాదాపు ఆరేళ్ళ తర్వాత సలార్ సినిమాతో సూపర్ హిట్ ఆ అందుకున్నాడు ప్రభాస్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మరో హీరోగా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటించాడు. ఈ సినిమా తర్వాత ప్రభాస్ కల్కి సినిమాతో మరో హిట్ అందుకున్నాడు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన కల్కి సినిమా ఏకంగా వెయ్యికోట్లకు పైగా వసూల్ చేసింది. ఇక ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైనప్ చేశారు. ఇక ప్రభాస్ లైనప్ చేసిన సినిమాల్లో సలార్ 2, కల్కి 2, రాజా సాబ్, ఫౌజీ, స్పిరిట్ సినిమాలను లైనప్ చేశారు. ఇదిలా ఉంటే ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సెలబ్రెటీలందరూ ప్రభాస్ ను తెగ పొగిడేస్తుంటారు. ప్రభాస్ మంచితనం గురించి.. ప్రభాస్ పంపించే ఫుడ్ గురించి ఎప్పుడు మాట్లాడుతూ ఉంటారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రభాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ ప్రభాస్ పై ప్రశంసలు కురిపించారు. అలాగే పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి. అతనికి చిన్న చిన్న ఆనందాలు ఎక్కువ ఇష్టం. స్టార్ డమ్ గురించి అస్సలు పట్టించుకోడు. సోషల్ మీడియాకు చాలా దూరంగా ఉంటాడు. ఇన్ స్టా గ్రామ్ లో ప్రభాస్ అకౌంట్ నుంచి షేర్ అయ్యే పోస్ట్ లు కూడా ప్రభాస్ షేర్ చేసేవి కాదు. ఈ మాట చెప్పి మీ అందరినీ నిరాశ పరిచినందుకు క్షమించండి అని అన్నారు పృథ్వీరాజ్. ప్రభాస్ ఎక్కువగా ఫామ్‌హౌస్‌లో సంతోషంగా ఉంటాడు. ఎక్కడైనా మొబైల్ పనిచేయని ప్రాంతానికి వెళ్దాం అని ఎప్పుడూ అడుగుతుంటాడు. అంత పెద్ద స్టార్ అయ్యుండి చిన్న చిన్న ఆనందాలను ఇష్టపడటం చూస్తుంటే ఆశ్చర్యంగా అనిపిస్తుంది అని అన్నారు. అలాగే సలార్ 2 త్వరలోనే ఈ సినిమా రానుందని అన్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న లూసిఫర్2: ఎంపురాన్ కూడా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుందని అన్నారు.

కుష్బూకు గాయం

ప్రముఖ సీనియర్ నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ తాజాగా గాయాలపాలైంది. ఆమె చేతికి కట్టుతో ఉన్న ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఫోటోని షేర్ చేసిన క్షణాల్లోనే, ఏమైందంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఖుష్బూ తన చేతికి గాయం అయిందన్న విషయాన్ని స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా వెల్లడించింది. అయితే ఆ పోస్టులో గాయం ఎలా అయ్యింది? ఎప్పుడు జరిగింది? అసలేం జరిగింది? అనే విషయాన్ని మాత్రం ఆమె వెల్లడించకపోవడంతో అభిమానులు టెన్షన్ పడుతున్నారు. కానీ అదే పోస్ట్ లో ఫోటోతో పాటు "అనుకోని గాయాలు మన ప్రయాణాన్ని ఆపాలని చూస్తాయి. కానీ మనం మాత్రం ఆగిపోవద్దు... చిరునవ్వుతో ముందుకు సాగాలి" అంటూ పాజిటివ్ గా రాసుకొచ్చింది. ఖుష్బూ చేసిన ఆ పోస్టులో ఆమె చేతికి కట్టు కట్టి ఉన్నట్టుగా కనిపిస్తోంది. అయితే ఇంతటి గాయమైనప్పటికీ ఖుష్బూ ఏమాత్రం టెన్షన్ పడకుండా, చెదరని చిరునవ్వుతో ధైర్యంగా కనిపిస్తుండడం విశేషం. అయితే ఆమెకు ఈ గాయం ఎలా అయింది ? అన్న విషయం మాత్రం ఇంకా సస్పెన్స్ గా మారింది.

పెళ్లి పీటలెక్కనున్న పార్వతి నాయర్

మలయాళ ప్రముఖ హీరోయిన్ పార్వతి నాయర్ త్వరలోనే పెళ్లిపీటలెక్కనుంది. ఓ వ్యాపార వేత్తతో కలిసి ఆమె ఏడడుగులు నడవనుంది. చెన్నైకి చెందిన వ్యాపారవేత్త ఆశ్రిత్ అశోక్ తో ప్రేమలో ఉన్న ఆమె త్వరలోనే ఏడడుగులు వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు తమ నిశ్చితార్థం జరిగినట్లు సోషల్ మీడియాలో ఫొటోలను కూడా షేర్ చేసింది. దీంతో కొద్ది క్షణాల్లోనే ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు పార్వతి నాయర్– అశోక్ లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 'మైసూర్ శాండల్' సోప్ బ్రాండ్ అంబాసిడర్‌గా పార్వతి నాయర్ పేరు మార్మోగిపోయింది. ఇప్పటి వరకు సుమారు 30కి పైగా చిత్రాల్లో నటించిందీ అందాల తార. తెలుగులో న్యాచురల్ స్టార్ నాని నటించిన జెండాపై కపిరాజు సినిమాలో పార్వతి నాయర్ పాత్రలో మెప్పించింది. గతేడాది విజయ్ నటించిన ది గోట్ చిత్రంలోనూ ఓ కీలక పాత్రలో మెరిసిందీ అందాల తార.